# గెలుపు

ఎ. సుజాతాదేవి

తల్లి ప్రవర్తన చాలాకోపం తెప్పించింది. తన కిష్టం లేకున్నా తల్లి ఆమె దారికి తనని తీసుకువెళ్ళాలని ఎంతగానో ప్రయత్నంచేస్తోంది. ప్రతిరోజూ హితబోధ "ఇదేబాటలో లక్షలు సంపాదించవచ్చు." అంటుంది తల్లి. ససేమీరా వీల్లేదని అందరిలా తానూ పెళ్ళి చేసుకుని బిడ్డలతో సుఖంగా జీవిస్తానని చెప్పింది తను.

"రవళీ, పెళ్ళి చేసుకుని అందరూ ఏం సుఖపడుతున్నారు చెప్పు! పెళ్ళయిన వారికి అన్నీ కష్టాలే. భర్త చెప్పుచేతల్లో జీవించాలి."

"ఏమయినా ఫరవాలేదు. నేను పెళ్ళి చేసుకుంటాను." అంది తను స్థిరంగా.

తను వైజాగ్‌లో పి.జి చేసి ఈ మధ్యే వచ్చింది. తను కాలేజీ బ్యూటీ.

అందంలో తనంత గొప్పవారే లేరని అందరూ అంటూ ఉంటారు. నాయుడుగారు తనని రెండవ భార్యగా స్వీకరిస్తాననీ, ఇరవై ఎకరాలు మాగాణీ రాసిస్తానని కబురు పంపుతున్నారు.

అందుకే అమ్మ ప్రతిరోజూ తనని ఒప్పించాలని చూస్తోంది. తను పెళ్ళో పెళ్ళో అని అమ్మకు నచ్చ చెప్తోంది.

"గౌరవంగా సంసారం చేసుకోవడమే నాక్కావాలి. ఈ భోగభాగ్యాలు నాకొద్దమ్మా!"

"నీకెందుకీ డబ్బు పిచ్చి! మనం ఏనాడన్నా గౌరవంగా బ్రతికామా! తండ్రి ఎవరని అడిగితే చెప్పలేకనే కదా! మనం ఎవరితో మాట్లాడలేకపోయేది."

"అది మన కులాచారం!" అంది అమ్మ.

"ఈ వ్యవస్థ మారాలని కలెక్టర్‌కి పిటీషన్లు పెట్టి మళ్ళీ నన్నా బురదలోకి లాగాలని చూస్తున్నావ్!"

'పద్మం బురదలోనే పెరగగలుగుతుంది, మంచి నీళ్ళలో పెరగలేదుతల్లీ"

"పెళ్ళిళ్ళు చేసుకుని సం సారం చేసుకుంటూ జీవిస్తే ఎంత ఆనందం! ఏదో ఉద్యోగం చేసి బ్రతకొచ్చు. ఇలాంటి దొడ్డిదారి బ్రతుకు నాకొద్దు. నువ్వు పడిన కష్టాలు నా కొద్దమ్మా!" తను బ్రతిమాలింది.

తల్లిది ఇప్పటికీ చెక్కుచెదరని అందం! ఆ అందం యవ్వనంలో ఉండగా మగవాళ్ళకి పిచ్చెక్కించేదని తన అమ్మమ్మ చెబుతూ ఉండేది.

ఏడువారాల నగలు, ఈ వాడకట్టు మొత్తం ఎవరికీ లేని చీరెలు, ఆస్తి అమ్మకానాడు ఉండేవి.

అందుకే అవన్నీ అమ్ముకు తింటూ తాము జీవిస్తున్నారు. ఏ దురలవాట్లు లేని తమ్ముడికి తమ కులం అన్నా తమ పుట్టక అన్నా ఎంతో వ్యధ.

తన తల్లి లాంటివారు డబ్బుకి ఆశపడి మేళాలు నిర్వహిస్తున్నారు. పోలీసువారి కన్ను గప్పి కొందరు, డబ్బు ముట్టజెప్పి కొందరు, ఇంకా వృత్తిని మానలేకపోతున్నారు.

నిజానికి ఇప్పుడు తమకే లోటూలేదు. మిగిలిన భూముల్తో బాగానే జరుగుబాటు అవుతుంది.

"యాభైయేళ్ళ అమ్మకోసం ఇప్పటికీ ఎవరో ఒకళ్ళు రాత్రివేళ వస్తూనే ఉంటారు. ఇంతపెద్ద ఇంటిలో ఏగదిలో ఏం జరిగేదీ ఎవరికీ తెలీదు. ఏ రాత్రి వేళ మంచినీళ్ళకో లేస్తే తప్ప తెలీదు. అదయినా పోలియో



తో ఇంట్లోనే ఉన్న చెల్లాయి చెబుతుంది. తను వైజాగ్‌లో చదువు కుంటూండగా ఇంక చెల్లాయిని ఎవరూ పెళ్ళి చేసుకోరనే ఉద్దేశ్యంతో కాబోలు

## మౌనం

గుర్నాదం చెప్పాడు కైలాసంతో.

"మా ఆవిడ ఎన్ని తిట్టినా...నేను ఒక్కమాటలో 'తిట్టినవన్నీ నీకే' అంటాను."

"దానికి మీ ఆవిడ ఏమీ అనదా"

"నోర్మూసుకుంటుంది"

"అంతబుద్ధి ఎలా వస్తుంది."

"నేనామాట పైకి అనను"

**-కె.వి.మధుసూదనరావు, కాకినాడ.**

చెల్లాయి వారిజని బాగా ఒకనాడు అలంకరించిందట. దానికీ విషయం అర్ధమయ్యి ఆరోజునుండి ఈనాటి వరకూ ఓమూల గదిలో తలుపుకి తాళం వేసుకుని పడుకుంటున్నా నని చెప్పింది. వారిజ ఇలాచేయటం ఇష్టంలేదు. నువ్వయినా పెళ్ళిచేసుకోమంటుంది. తననిష్టపడ్డ మోహన్‌ని అమ్మను ఒప్పించి ఆర్భాటం గానే పెళ్ళిచేసేందుకు అంగీకరించేలా చేశాడు తన తుమ్ముడు గోపాల్. మోహన్‌కి వెనక ఎవరూ పెద్ద వాళ్ళు లేరు.

అమ్మఅయిష్టంగానే అంగీకరించి ఈ పెళ్ళి చేసింది. ఇద్దరు పిల్లలతో ఇంజనీర్ అయిన మోహన్‌తో జీవితం సుఖంగానే గడిచిపోతోంది.

దేనికీలోటు లేకుండా సుఖంగా గడుస్తున్నాయి రోజులు. కానీ వచ్చిన చిక్కల్లా ఇద్దరిబిడ్డల తల్లయినా పసిమిచ్చాయ తో ఇంకా మెరిసిపోతున్న తన అందం మోహన్ కొలీగ్సునీ కామెంట్స్ చేసేలా చేసింది. అవన్నీవిని మోహన్ గర్వంగా పొంగిపోయేవాడు. నననింకా మురిపెంగా చూసేవాడు. తనకిదంతా చాలా బాధగా ఉండేది. ఎవరైనా వస్తే వాళ్ళ ఎదుటికి తను రానంటూ తప్పించుకుని పిల్లలతో, పనిమనిషి తో టీ పంపించేది.

ఇన్ని విధాలా జాగ్రత్త పడ్డా మోహన్ పథకం చివరి వరకూ తను తెలుసుకోలేకపోయింది. ఒకరోజు మోహన్ చెప్పిన విషయం తనను పిచ్చిదాని లా చేసింది.

'రవళీ, ఈరోజు మా కాంట్రాక్టర్లు మనింటికి డిన్నర్‌కి వస్తారు. వాళ్ళతో మనకి చాలా పన్లున్నాయి. మనభవిష్యత్తు వాళ్ళ చేతుల్లో ఉంది. అందుకే నీవు ఎలాగో వాళ్ళని మెప్పించి మన భవిష్యత్తుకు బంగారు బాట వేయాలి. సాయంత్రం చక్కగా ముస్తాబైనీవు నవ్వుతూ ఉండాలి."

"ఏమో బాబూ, మీరు చెప్పింది నాకేం అర్థం కావడం లేదు. అన్నీ వంటలూ రెడీ చేస్తాను మీరే వడ్డించుకోండి. ప్లీజ్ నాకలా అందరిఎదుటా నిలబడా లంటే ఏదోగా ఉంటుంది."

అదేం కుదరదు. ఎంతో ఖర్చుపెట్టి చేస్తోన్న ఈపార్టీకి నీవు లేకుండానా! నువ్వు లేకపోతే అందరూ ఏమనుకుంటారు చెప్పు."

చివరికి చేసేది లేక మోహన్ చెప్పినట్లు అందంగా అలంకరించుకుంది.

సాయంత్రం రెండుమూడు స్వీట్లు, పలావు తయారుచేసి ఇల్లంతా నీట్‌గా సర్ది అతిథులకోసం ఎదురుచూస్తోంది.

ఎనిమిది గంటలకు కారు హారన్ విన్పించింది. తనూ, మోహన్ గబగబా వెళ్ళి వాళ్ళని ఆహ్వానించారు.

ఒకతను యాభైఏళ్ళు దాటి ఉంటాడు పెద్ద పొట్ట తో రాజకీయ నాయకుడిలా ఉన్నాడు. అతడు భీమా రావ్ అని పరిచయం చేశాడు మోహన్.

ఆయనది విజయనగరం అని - వైజాగ్‌లో కం ట్రాక్టరు అని చెప్పాడు.

"నమస్కారమండి" అంది తను మర్యాదగా చేతులు జోడించి.

ఇంకోతను నలభై ఏళ్ళు పైబడి ఉంటాడు. ఎత్తుగా ఉన్నాడు. పేరు పుల్లారావ్ అని పరిచయం చేసి "వీరిది మర్కటపురం. మీ జిల్లావారే! ఈ ప్రాంతానికి వచ్చి కాంట్రాక్టులు చేస్తున్నారు." అంటూ పరిచ యాలు ముగించాడు మోహన్.

మొత్తంమీద వీళ్ళిద్దరూ తనవైపు తినేసేలా చూస్తున్నారు. ఏమిటో ఊపిరాడనట్లుంది.

ఎలాగయితేం! మోహన్ సహాయంతో భోజనాలు వడ్డించింది తను. ఇద్దరూ ఆవురావురు మంటూ తిన్నారు. వంటకాలన్నీ మెచ్చుకుంటూ భోజనం చేస్తూ తనవైపు ఆదోలా చూస్తున్నారు.

భీమారావ్ ఏదోపని ఉందని తనకి విజయనగరం నుండి ఫోన్ వచ్చిందని చెప్పి భోజనం కాగానే వెళ్ళిపోయాడు. ఇకమిగిలింది పుల్లారావ్.


వచ్చిందగ్గర్నించీ అతడు తనను తినేసేలా చూస్తున్నాడు." "మీది తారాపురమా"ని అడిగాడు.

"అవునండీ" చెప్పింది.

పిల్లలకు భోజనాలు తినిపించి వాళ్ళని నిద్ర పుచ్చింది. మోహన్, పుల్లారావ్ కల్సి మేడమీదికి వెళ్ళారు. భోజనం చేసి నిద్రముంచుకు రావటంతో గబగబా పనులన్నీ పూర్తిచేసి గిన్నెలన్నీ వంటింట్లోవేసి అలసటగా పిల్లల ప్రక్కచేరి పడుకుంది తను. ఇంకా నిద్రపట్టలేదు. ఇంతలో మోహన్...

"రవళీ ఓసారి పైకిరా" పిలిచాడు. "ఎందుకండీ నిద్రపోవాలని ఉంది."

అప్పటికే బాగా త్రాగినట్లుగా మోహన్ వద్దనుండి గుప్పున వాసన వస్తుంది.




ఎమ్.శేఖర్ రావు, కార్టూనిస్ట్, కోమటి వీధి, పార్లఖిముండి-761 200, గజపతి-జిల్లా(ఒరిస్సా)

## ఖూనీ

రోజూ తను వాయించే రాగాన్నే పరమ భయంకరంగా ఫిడేల్‌మీద వాయించసాగాడు నాగశాస్త్రి.

"ఎందుకయ్యా అంత భయంకరంగా వాయిస్తావు ఆ రాగాన్ని?" అడిగాడు పక్కింటాయన భరించలేక.

"ఆ రాగం అనుదినం నన్ను వెంటాడుతోం దండీ!" చెప్పాడు నాగశాస్త్రి గొప్పగా.

"అవును మరి, నువ్వారాగాన్ని ఖూనీ చేస్తే అది వెంటాడక ఊరుకుంటుందా?" చిరాగ్గా అన్నాడు పక్కింటాయన.

-ఎం.లక్ష్మణ్, కాకినాడ.

అయినా లేచి మేడమీదికి వెళ్ళింది. నిద్రమత్తులో తూలిపోయేలా ఉంది తను. మోహన్ తన భుజం చుట్టూ చేయివేసి నడిపించి తీసుకెళ్ళాడు. "ఏమిటండీ పైకి ఎందుకు తీసుకొచ్చారు?" అని అడిగేలోగా. క్రిందిబోల్టువేసి తలుపులు మూస్తున్న చప్పుడు.

మోహన్ క్రిందికి వెళ్ళిపోయి ఉంటాడు. తను తలుపుగట్టిగా లాగింది. అయినా రాలేదు. ఏం చేయాలో తోచలేదు. క్రిందికి వెళ్ళే తలుపు మూస్తే ఇంక మార్గంలేదు. పైన గదిలో పడుకోవాలి.

అసలెందుకు ఇలా చేశాడు. ఆ కాంట్రాక్టరు వెళ్ళిపోలేదా! ఒక్కక్షణం గుండె దడ దడలాడింది. ప్రక్కనే ఏదో అలికిడి! పుల్లారావ్! బాగా తాగినట్లుగా వాసన! అంటే వాళ్ళిద్దరూ బాగా తాగుతూ ఉన్నారన్న మాట.

పుల్లారావ్ 'ఏయ్ చిలకా రా!' అంటూ తన మీద చెయ్యివేశాడు.

"చెయ్యితీయ్" అన్నాను.

విననట్లుగా రెండు చేతులతో మరింత దగ్గరకు తీసుకుని నా మొఖంలో మొహం పెట్టి 'రవళీ', ఎంత చక్కని పేరు నీది" అన్నాడు.

తనెంత వారించినా వినలేదు పుల్లారావ్. "మీ ఆయన ఓ పని గురించి నన్ను నీ శరీరం వాడు కోమన్నాడు. ఎప్పుడుకావాలన్నా నిన్ను నాతో పంపిస్తాడు ఎక్కడయినా నీతో ఎంజాయ్ చేయొచ్చు నేను." అన్నాడు నవ్వుతూ పులిలా.

"మీకు దణ్ణం పెడతాను ప్లీజ్ నన్నొదలండీ."

"ఆ అంత తేలిగ్గా వదులుతానా! ఇంత అందగత్తెని వదిలినా వాడొట్టి పిచ్చివాడికందే లెక్క. ఎందుకంటే ఇలాంటి అందాన్ని నేనెప్పుడూ పొందలేదు. నామాట విను. రా మీ ఇంట ధనరాసులు బోలెడు సంపాదన ఇకనుంచీ, అయినా నీ మొగుడు, నీతో వ్యాపారం చేస్తే లక్షలు గడించొచ్చు! ఈ ఉద్యోగం ఎందుకు? ఉత్తతెలివి తక్కువ వాడిలా ఉన్నాడు రా రవళీ."

అంటూ గదిలోకి లాక్కుపోయాడు.

ఆ గదిలో నిండా వెగటు పుట్టించే అలంకరణ, మల్లెపూలు. సాయంకాలం మోహన్‌పైన చేసిన ఏర్పాటు ఇదన్నమాట. చూడగానే ఏడుపు వచ్చింది.వాడు తన ఆనందంకోసం పువ్వులా నలిపేశాడు. మోహన్ వచ్చి ఏవో సంతకాలు చేయించుకున్నాడు. మోహన్ ఎదురుగ్గానే మళ్ళీ తళ్ళుపులు వేసి ముద్దు పెట్టుకున్నాడు పుల్లారావు.

"ధ్యాంక్యూ నువ్వు మనకెంతో ఉపకారం చేశావు. ఇలా ప్రతీ పనికి నీ సహకారం ఉంటే మనం త్వరలోనే కోట్లు సంపాదించొచ్చు." మోహన్ మురిసిపోతున్నాడు.

వాడు తన శరీరంతో ఆడుకుంటుండగానే తనో నిర్ణయానికొచ్చింది. టైం మూడయింది.

ఆ రాత్రంతా తెల్లవార్లూ ఏడుస్తూనే ఉంది. వాడిన మల్లెపూలు గదంతా చిందరవందరగా తన ఆలోచనల్లా ఉన్నాయి.

ఒకసారి చిరిగిన విస్తరిలా తయారయింది బ్రతుకు ఇంకెన్నిసార్లు తనను వాడుకుంటాడో భీమారావ్. ప్రతిసారీ తాను బలవ్వకమానదు. కట్టు కున్న భర్తే తననిలా వ్యభిచారిణిగా మారిస్తే దుమ్ములోంచి బురదలోకి వెళ్ళి బ్రతుకుని ఈడ్చలేదు తను.

ఎన్నో మాయమాటలు చెప్పేవాడు మోహన్. తనతోడిదే ప్రపంచం అనీ చెప్పి పెళ్ళాడి తీరా తనని లా వాడుకుంటాడా, ఎంతవంచనా!' ఇలా ఆలోచిస్తూ కుమిలిపోయింది రవళి. ఎలా తెల్లవారిందో తెలియదు."

మోహన్ తనూ పెద్దగా మాట్లాడుకోలేదు. ఆఫీసుకి మోహన్ వెళ్ళగానే తనవీ, పిల్లలవీ బట్టలు మొత్తం సర్దుకుంది.

తన గురించి వెతికే ప్రయత్నం చేసినా ప్రయోజనం ఉండదనీ, పోలీసులు నీకోసం వెతికేలా చేస్తానని భయపెడుతూ ఉత్తరం రాసిపెట్టి తెలిసిన లేడీస్ హాస్టల్లో ఆయాగా చేరడానికి నిర్ణయించుకొంది రవళి. ★

## హిందీ ప్రేమికుడు



ప్రభుదేవా. నగ్మా జంటగా నటించిన తమిళ చిత్రం 'కాదలన్' తెలుగులో' ప్రేమికుడు'గా అనువాదం అయి సూపర్ హిట్టయింది. ఇపుడీ చిత్రాన్ని హిందీలోకి 'ఏ హై ముకాబ్‌లా' అనే పేరుతో డబ్ చేస్తున్నారు.

'ప్రేమికుడు' పాటలు ఎంతగా హిట్టయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ క్రేజ్ దృష్ట్యానే హిందీ వెర్షన్ ఆడియో- వీడియో హక్కులకు విపరీతమైన పోటీ ఏర్పడింది. చివరికి 'టైమ్' 'వీనస్' ఈ రెండు ప్రముఖ సంస్థలు సంయుక్తంగా కలిసి 3 కోట్ల రూపాయలు భారీ మొత్తానికి హక్కుల్ని సొంతం చేసుకున్నట్టు బాలీవుడ్ సమాచారం.

-మౌర్య.